విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

31-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 119

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

**కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు**

**కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య**




**అమరావతి,ప్రభాత సూర్య:** రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది.

2,లో

## కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

శంకర్ గుప్తం మురుగుకాల్వ పూడికతీతకు శంకుస్థాపన

రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం



# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

### చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్

### చెత్త ఏరివేతకు వారినికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్



- ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి
- జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి
- జోనల్ కమిషనర్లకు సిఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

2లో

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

- అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
- భారీగా తరలివచ్చిన ప్రముఖులు
- సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం
- కుటుంబ సమేతంగా తిరుమలకు రేవంత్ రెడ్డి
- శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సిఎం

2,7లో

## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని

బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్



## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా

రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ

- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ

“ కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది.

**హైదరాబాద్‌ప్రభాత సూర్య:** కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు.



## బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి

**కొన్ని రోజులుగా అస్వస్థతో ఆస్పత్రిలో చికిత్స**

ఢాకా,డిసెంబరు 30 (ఆర్ఎన్ఎ): బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ అధినేత్రి ఖలీదా జియా(80)

2లో

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

**మరో హిందువు దారుణ హత్య**

ఢాకా,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): బంగ్లాదేశ్ లో హిందువుల

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత



కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం

ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

**కోల్‌కతా,ప్రభాత సూర్య:** భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు.

## ప్రియాంక తనయుడు రెహానా నిశ్చితార్థం

**జాతీయ మీడియాలో కథనాలు**



**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, పారిశ్రామికవేత్త

మిగతా 2లో



## విజయవాడ రహదారిపై కన్నేయండి

సంక్రాంతి రద్దీ లేకుండా ప్లాన్ చేయండి

అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు.



## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

### క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం

- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగాగ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు.

# కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్ధవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్ధత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

అంబేద్కర్ కోనసీమ,డిసెంబరు 30(ఆర్ఎన్ఎ):కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్ల పొడవునా పూడికతీత పనులు,14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో అధికారులకు పవన్ కీలక సూచనలు చేశారు. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఃఖదాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడించారు. ఈ పనులకు రూ.20.62 కోట్లు కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేందప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

# బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

పోలీసులు సమర్ధంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు.

## విజయవాడ రహదారిపై కన్నేయండి

ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకుచేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷-లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజీల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధం గా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు.

రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

తిరుమలతెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణెశ్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

# సర్వేల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కన్వీనర్‌గా నలపరాజు స్వామి

**పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా అందరూ కలిసి పని చేయాలి ...బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు స్వామి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. సర్వేల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న వీరమల్ల జంగయ్య స్వయంగా పదవి నుండి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు. భవిష్యత్తులో గ్రామంలో నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తానని పార్టీ సంస్థగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తానని వారు తెలిపారు. మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కన్వీనర్ గా నలపరాజు స్వామిని నియమిస్తున్నట్టు మండల అధ్యక్షులు నర్రి నరసింహ నియామక పత్రం అందజేశారు. భవిష్యత్తులో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్య కలాపాలన్ని కన్వీనర్ ఆధ్వర్యంలోనే జరుగుతాయని పార్టీని సంస్థగత నిర్మాణం, పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేయాలని తెలిపారు.నూతనంగా కన్వీనర్ గా నియామకమైన నలపరాజు స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ పార్టీ బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



# రాష్ట్రంలో నయవంచకపాలన

## మాజీ ప్రభుత్వ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి



**రాజాపేట, డిసెంబర్ 30( ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ నయవంచకపాలన అందిస్తుందని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారతదేశంలోనే అక్షయపాత్ర పోషించిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఆత్మహత్యల తెలంగాణగా దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు అరిగోస పెట్టుతుండడంతో ఎంతోమంది రైతులు ఆత్మబలి దానాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రెండేళ్ల పాలనలో ఇప్పటికీ 1200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కేసీఆర్ అందించిన జన రంజక పాలనతో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించిందని, అలాంటి తెలంగాణను నేటి చేతకాని పాలకులతో అభివృద్ధిలో ఆమడ దూరంలో నిలిచిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల బంగారు తెలంగాణ కల కలగానే మిగిలిపోయే రోజులు దాపురించాయన్నారు. నాటి సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎలాంటి వివక్షకు గురైందో, నేడు రేవంత్ సర్కార్ లో సైతం అలాగే వివక్షకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేశారని, నిరంతరం రైతు శ్రేయస్సు కోసం పరితపించిన రైతు బాంధవుడని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే మొదటగా రైతు భరోసా ఎగ్గొట్టడమే కాకుండా, యాసంగిలో వరి నాట్లు పూర్తవుతున్న దశలో రైతు భరోసా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాజాపేటకు సాగు నిరంధించేందుకు మంజూరైన డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా కాల్వపల్లి బ్రిడ్జి నిర్మాణం సైతం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గెలిచిన ఆరు నెలల్లోపు రాజాపేటకు సాగు అందిస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్న ఇంతవరకు తట్టెడు మట్టి తీసిన దాఖలాలు లేవన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకొని, రాజాపేట మండలాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. ఎలాంటి అవగాహన లేని కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు ఎర్రగుకుల జశ్వంత్, బెడద వీరేశం, రెడ్డబోయిన రాజు, రాణి, దేవి, సర్పంచ్ లు పాల్గొన్నారు.



# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మెరిసిన ఎంపల్లి సహస్ర



**మందమర్రి, సూర్య :** మందమర్రి పట్టణ నివాసి, మంచిర్యాల కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ (సీబీఎస్సీ) 6వ తరగతి విద్యార్థిని ఎంపల్లి సహస్ర కూచిపూడి భరతనాట్యం లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైంది.డిసెంబర్ 27న భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్ లో కూచిపూడి నృత్య కళాకారులు మూడు రాష్ట్రాల నుండి దాదాపు 4608 మంది నాట్య కళాకారులు పోటీకి హాజరయ్యారు. అనంతరం వీరందరూ ఒకే వేదికపై నృత్యం చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్నారు. ఈ విద్యార్థిని వరల్డ్ రికార్డ్ కు ఎంపిక కావడం పట్ల తల్లి ఎంపల్లి స్వర్ణ లత, తండ్రి రంజిత్, తాతలు సురేందర్, భీమయ్యలు తెగ మురిసిపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహస్రకు చిన్నతనం నుండే కూచిపూడి, జానపద నృత్యం, భరతనాట్యాలపై మక్కువ కనబరచడంతో తాము శ్రీ సాయి నాట్య కళానిలయం శిక్షకురాలు అశ్విని దగ్గర శాస్త్రీయ సాంప్రదాయ నృత్యా శిక్షణకు పంపించినట్లు వెల్లడించారు.

# మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసినసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 11 వ వార్డులో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరయ్యారు. మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టుగిరి, 11వ వార్డు సభ్యులు చింతల శైలజ సత్యనారాయణ లతో కలిసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బల్గురి శివ, నీళ్ల అనిత శంకర్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ, రాచకొండ రమేష్ బాబు, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బోయ శంకరయ్య, బొడ్డు పెల్లి లోకనాథం, ఈసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# నల్గొండలో తేజశ్రీ చికెన్ షాప్ ప్రారంభం

**నల్గొండ డిసెంబర్ 30 ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రం శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన నూతన తేజశ్రీ చికెన్ సెంటర్ ను మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, నోముల భగత్ లు ప్రారంభించి మాట్లాడారు కస్టమర్ల ఆశీర్వాదం పొందాలని నమ్మకం నాణ్యతకు మారుపేరు తేజశ్రీ చికెన్ సెంటర్ అని తెలిపారు. తేజశ్రీ చికెన్ సెంటర్ నిర్వాకులు నల్లబెట్టి పురుషోత్తం, పళ్ళ రంజితులు మాట్లాడారు . తేజశ్రీ చికెన్ సెంటర్ లో స్నేహ ప్రముఖ కంపెనీకి చెందిన కోళ్లను మాత్రమే కోసి అమ్మబడునని మా యొక్క షాపులో తాజా, రుచికరమైన, శుభ్రతలను పాటిస్తామని శుభకార్యాలకు, ఇతర అవసరాలకు ఆర్డర్లపై సప్లై చేస్తామని, నూతన చికెన్ సెంటర్ ఆపర్లు ప్రస్తుతం అద్దెకిల చికెన్ కు రెండు గుడ్లు , కిల చికెన్ కు నాలుగు గుడ్లు ఉచితం డిస్కౌంట్ లభించునని పట్టణ, గ్రామీణ ప్రజలు, రెస్టారెంట్లు, మొదలైన వారు మా యొక్క షాపుని సందర్శించి ఆశీర్వాదం కావాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రామారావు, కొండూరు సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి, బొమ్మరిల్లు నాగార్జున, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు. తదితరులు పాల్గొన్నారు

# నగరంలో ఫుట్ పాత్ లపై చలిలో నిద్రిస్తున్న అభాగ్యులకి బ్లాంకెట్ల పంపిణీ, అన్నదానం..

**రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శేరిలింగంపల్లి అమ్మ అను ఫౌండేషన్..**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ లో ని యువత ముందుకు వచ్చి అమ్మ అను ఫౌండేషన్ (ఏ ఏ ఎఫ్ ) అనే ఫౌండేషన్ పెట్టి కొన్ని వందలాది పిల్లలకి సమయం కీ అన్నం దొరకని పేద వాళ్లకి ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ముందుకొచ్చి వాళ్లకు తోచి నంత సహాయం చేస్తున్నారు. దాదాపుగా రెండు ఏళ్ల నుండి 219 వారాలు అన్నదాన కార్యక్రమం లను విజయవంతంగా నిర్వహించారు . అమ్మ అను ఫౌండేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫుట్ పాత్ మీద పడుకునే వాళ్లకి బ్లాంకెట్స్, ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అమ్మ అను ఫౌండేషన్ యువత చేస్తున్న కార్యక్రమంలను స్ఫూర్తి గా తీసుకొని యువత ముందుకొచ్చి సామాజిక బాధ్యత గా అవసరత ఉన్న నిస్సహాయ స్థితిలో ఉన్న వాళ్లకు తోచిన విధంగా సాయం చేసి, అన్నదానం మహాదానం లాంటి సేవలు అందించాలని వారు తెలిపారు.



# బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



**నల్గొండ- ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్గొండ డిఎస్పీ కే శివరాం రెడ్డి సూచనలమేరకు వన్ టౌన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న, వ్యక్తులపై నిఘా పెట్టడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న గరుడాద్రి కాలనీలో కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో డబ్బులు పెట్టి జూదం ఆడుతున్నారని సమాచారం రాగా నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది వెళ్లి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుబడి చేయడానికి ప్రయత్నించగా, అందులో ఒక వ్యక్తి పోలీస్ వారిని గ్రహించి పారిపోవడం జరిగినది. మిగిలిన ఐదుగురిని చాకచక్యంగా పట్టుబడి చేసి వారి వద్ద నుంచి 2650 రూపాల నగతు, ఐదు స్మార్ట్ ఫోన్లు, పేకాట ఆడటానికి ఉపయోగించిన 103 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని, ఆరుగురి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది.



## మున్నూరు కాపు సంఘం పట్టణ క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్గొండ డిసెంబర్ 30 ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో మంగళవారం ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ మరియు ఉపాధ్యక్షులు అందరు వేణు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట నర్సయ్య మరియు ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్ల ,గోపగాని మాధవి కాంగ్రెస్ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు, జవ్వాజిఇంద్రయ్య పట్టణ అధ్యక్షులు మరియు గౌరవ అధ్యక్షులు చామల కేశవులు ప్రధాన కార్యదర్శి చింతల చంద్రశేఖర్ కాన్సెన్సీ అధ్యక్షులు శ్యాంసుందర్ మరియు ఉపాధ్యక్షులు వైద్యం రామారావు, కార్యదర్శి ఎర్రమళ్ళ భాస్కర్ , యూత్ ప్రెసిడెంట్ పాదంఅనిల్ కుమార్ యూత్ సెక్రెటరీ కట్టె కోలు అనిల్ , ఉపాధ్యక్షులు పాదం రవి కుమార్ మరియు మున్నూరు కాపు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముత్యాల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గోవిందు సుధాకర్, కోశాధికారి యాద వాసుదేవ్ పాల్గొన్నారు.ఇట్లు పట్టణ అధ్యక్షులు జవ్వాజి ఇంద్రయ్య కార్యదర్శి ఈరోజు మున్నూరు కాపు సంఘం పట్టణ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ మరియు ఉపాధ్యక్షులు అందరు వేణు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట నర్సయ్య మరియు ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్ల ,గోపగాని మాధవి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు జవ్వాజి ఇంద్రయ్య కార్యదర్శి చింతల చంద్రశేఖర్చింతల చంద్రశేఖర్ గౌరవ అధ్యక్షులు చామల కేశవులు ప్రధాన కార్యదర్శి చింతల చంద్రశేఖర్ కాన్సెన్సీ అధ్యక్షులు శ్యాంసుందర్ మరియు ఉపాధ్యక్షులు వైద్యం రామారావు, కార్యదర్శి ఎర్రమళ్ళ భాస్కర్ , యూత్ ప్రెసిడెంట్ పాదంఅనిల్ కుమార్ యూత్ సెక్రెటరీ కట్టె కోలు అనిల్ , ఉపాధ్యక్షులు పాదం రవి కుమార్ మరియు మున్నూరు కాపు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముత్యాల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గోవిందు సుధాకర్, కోశాధికారి యాద వాసుదేవ్ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రాచీన శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాచీన శివాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గెలుపొందిన తర్వాత మొదటిసారిగా శివాలయం ని దర్శించుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు రాజమౌళి ఉప్పల లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సాయినాథ్ గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు గౌడ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కాసాల సర్పంచ్ కోటంల వెంకటేష్ కు ఘన సన్మానం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్29:** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మంగళ వారం నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ సర్పంచి కోటంల వెంకటేష్ ను తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని,ప్రజల ఆశయాలకు అనుగునంగా పనిచేస్తూ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని సూచించారు.అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ముక్య అతిథులుగా హాజరై నూతన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సర్పంచి కోటంల వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఘన సన్మానం కాసాల గ్రామ ప్రజలకు గర్వ కారణమని,ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తా అన్నారు.

# కొత్త సంవత్సరం వేడుకల పేరుతో ప్రజలకు భంగం కలిగింస్తే కఠిన చర్యలు

- సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి.
- డిసెంబర్-31 సాయంకాలం నుండే విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు.
- డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలుకే.
- మైనర్లు వాహనాలు నడుపుతూ, పట్టుబడితే వాహన యజమానిపై కేసులు నమోదు.
- నూతన సంవత్సరం వేడుకలకు డీజేలు, సౌండ్ సిస్టెంస్ వినియోగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపియస్.




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30 :** నూతన సంవత్సర వేడుకల పేరుతో సామాన్య ప్రజానికానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లకు తావులేకుండా సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. డిసెంబర్-31 వేడుకలకు సంబంధించి ఎలాంటి అక్రమ మద్యం రవాణా జరగకుండా ఇప్పటికే వాహనాల తనిఖీలు ప్రారంభించడం జరిగిందని, డిసెంబర్ -31 రోజు సాయంత్రం నుండే పోలీస్ బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేస్తాయని అన్నారు. పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల రోడ్లపై తనిఖీలు ఉంటాయని, మద్యం సేవించి, వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇట్టి విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబందిత వాహన యజమాని, కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు, పార్టీలకు, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి, సంబధిత వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగతుందన్నారు. ఈ వేడుకుల సందర్భంగా నిర్వహించుకునే ఎలాంటి కార్యక్రమాలైన తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు.. జిల్లా వ్యాప్తంగా 30, 30a పోలీసు యాక్ట్ అమలులో ఉందని, పోలీసుల ముందస్తు అనుమతిలేనిది, ఎలాంటి సభలు, సమావేశాలు, నైట్ పార్టీలు నిర్వహించరాదు.డిసెంబర్ 31 అర్ధ రాత్రి పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు వినియోగించి ఇతరులను ఇబ్బందులకు గురిచేయరాదు. జిల్లా వ్యాప్తంగా డీజేలు వినియోగించడం నిషేధం అని, నిబంధనలు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే డీజేలు సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుంది. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా, సౌండ్స్ చేస్తూ నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. న్యూఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మితే షాప్ యాజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిసేవించకూడదు. పైన తెలుపబడిన సూచనలను ఎవరైన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ఉ కంట్రోల్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవలని సూచించారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ నూతన ఆశయాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. ఆనందోత్సాహాలతో, తగిన జాగ్రత్తలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్.ఎఫ్.ఐ పోరాటం ఆగదు.

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30:** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రాయల్ జూనియర్ కళాశాలవద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలో కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, "అధ్యయనం పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కూడా విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని ఆయన అన్నాడు. కానీ ఒక తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శేఖర్,ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ పావని, నాయకులు రవి,శ్రావణి, అనిత, కవిత ,నవనీత, అఖిల, మమత,రమ్య, తదితరులు పాల్గొన్నారు.






## వ్యాపారులకు తడి చెత్త పొడిచెత్తపై అవగాహన కార్యక్రమం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30:** నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలో గల అన్ని రకాల వ్యాపార సంస్థలకు తడి మరియు పొడి చెత్తలపైన అవగాహన కల్పించడంతో పాటు రోజువారిగా వెలువడే చెత్తను తప్పనిసరిగా వేరుచేసి వారి కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి కమర్షియల్ వాహనానికి అందజేయాలని, అలా కాదని చెత్తను బహిరంగంగా పారవేసిన లేదా కాల్చిన వారిపైన శాఖా పరమైన చర్యలతో పాటు భారీగా జరిమానాలు విధించబడునని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వ్యాపారి తప్పనిసరిగా వృత్తి వ్యాపార లైసెన్సులు పొంది ఉండాలని లేనియెడల వారి పైన కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోబడుదని సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, జవాన్లు జేమ్స్, జనార్ధన్, అశోక్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దామోదర దంపతులు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30 :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం వైకుంఠపురం శ్రీ మహాలక్ష్మి గోదా సమేత విరాట్ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో ప్రత్యేకమైన అలంకారాలతో వైభవంగా ముస్తాబై భక్తులతో కిటకిటలాడుతున్నది. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని వైకుంఠపురం లోని అలివేలు మంగమ్మ, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు, అమ్మవార్ల పల్లకి సేవలో మంత్రి దామోదర రాజనర్సింహ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన ఉత్తర ద్వారా ప్రవేశం కోసం వేకువజామునుండి క్యూ లైన్ లో బారులు తీరి స్వామివారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు. వైకుంఠపురం లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ప్రవేశం చేయాలనే తలంపుతో తెల్లవారుజామున నుండి క్యూలైన్లలో నిలబడి స్వామి దర్శనం చేసుకుంటున్న భక్తులు. మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు ఉత్తర ద్వారా ప్రవేశం ద్వారానికి పూజలు నిర్వహించి ఉత్తర ద్వారా ప్రవేశం చేయించిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి దంపతులను ఆశీర్వదించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిలో స్వామివారి దర్శనం చేసుకుంటే ఏరకమైన అనుభూతి కలుగుతుందో సంగారెడ్డి ప్రజలకు ఇక్కడ అదే అనుభూతి కలుగుతుందని, ఈ ఆలయం కూడా చాలా పురాతనమైన ఆలయం అని, ఇక్కడ స్వామివారు భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం అని ఆయన కొనియాడారు.

## కేఫ్ మజా రెస్టారెంట్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమీపంలో వి.వెంకటాయపాలెం నందు నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ మజా రెస్టారెంట్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కేఫ్ మజా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిపాలేం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతురావు జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పరమ పవిత్రం వైకుంఠ పర్వదినం..

### ఉత్తర ద్వార దర్శనం... సర్వదా శుభదాయకం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినమని వైకుంఠ ద్వార దర్శనం... సర్వదా శుభదాయకం రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి వైకుంఠ ఏకాదశి పర్వదినాన వేకువ జామున తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సంవత్సరంలో తనకు అత్యంత ఇష్టమైన రోజు, శాంతి, భక్తి, గోవిందునిపై ప్రేమతో నిండిన రోజజుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన తన నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

### పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి ..జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30:** పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా వినియోగించాలన్నారు. పి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎంఈఓలు వ్యక్తిగతంగా పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగావినియోగించాలన్నారు. కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎం ఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకో వచ్చన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ మాస్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5లక్షల విలువచేసే వెండి ఆభరణాలను బహూకరించారు





**గండిపేట : సూర్య ప్రతినిధి:** అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్లోని టీఎన్జీవోస్ కాలనీలో వెంకన్న గుట్టపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం ద్వారా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆదర్శ కాలనీలోని జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులు స్వామివారికి రూపాయలు ఐదు లక్షలు విలువచేసే రెండు కిలోల వెండి ఆభరణాలను బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

## గుట్టుచప్పుడు కాకుండా జింక మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు





**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** అత్తాపూర్ లో గుట్టుచప్పుడు కాకుండా జింక మాంసం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేర్ నుంచి నగరానికి ఓ జింకను తీసుకువచ్చిన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ లో మహ్మద్ ఇర్ఫానుద్దీన్ అనే వ్యక్తి విక్రయిస్తున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ ఓటీ పోలీసులు ఇర్ఫానుద్దీన్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 15 కిలోల జింక మాంసం, జింక తోలు, తలతో పాటు రూ.3,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## శ్రీ మణికంఠ మినీ మార్ట్ ప్రారంభించిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం ముస్తాప నగర్ లో శ్రీ మణికంఠ మినీ మార్ట్ ని ఖమ్మం నగర 19 వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మార్ట్ దిన దిన అభివృద్ధి మంచి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్ట్ యజమాని ఒగ్గు నరసరావు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల సమస్యకు పరిష్కారం చూపాలి

### హిమగిరినగర్ కాలనీవాసులు

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ 2 లో వీధికుక్కల బెడద తీవ్రమైందని, సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. తమ వీధిలో ఇటీవల కుక్కల బాధ తీవ్రంగా పెరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్డుపై తిరుగుతున్న కుక్కల కారణంగా చిన్న చిన్న పిల్లలు బయట ఆడటానికి భయపడుతున్నారన్నారు. అలాగే వృద్ధులు ఉదయం, సాయంత్రం నడకకు వెళ్లేటప్పుడు కూడా అసౌకర్యం, ప్రమాదభయంగా మారిందన్నారు. ఈ పరిస్థితి ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధిలోని కుక్కల సమస్యపై తగిన చర్యలు కుక్కల నియంత్రణ, స్టెరిలైజేషన్, పునరావాస చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## నగరంలో ఎకో ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఉత్పత్తులు

హైదరాబాద్: దేశంలోని సంపన్న వర్గాలు యూరోపియన్ ఇంటీరియర్ పై ఆసక్తి చూపిస్తున్నారు .ఈ నేపథ్యంలో యూరోపియన్ తో పాటు జర్మనీ,జపాన్ దేశాలకు చెందిన ఇంటీరియర్ ఉత్పత్తులతో కొత్తగా ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు యువ ఇంటీరియర్ డిజైనర్లు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో త్వరలో కొత్త స్టూడియోను లాంచ్ చేయనున్నట్లు వెల్లడించారు .ఇంటికి ఇంటీరియర్ అందాన్ని తీసుకువస్తుందని...ఎకో ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఉత్పత్తులతో సరికొత్త డిజైన్స్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు .తెలుగు రాష్ట్రాల్లోని కస్టమర్లకు ఇప్పటికే తాము యూరోపియన్ ఇంటీరియర్ డిజైన్స్ అందించామని...త్వరలోనే స్టార్ట్ ఫ్ తరహాలో కొత్త స్టోర్ ను లాంచ్ చేయనున్నట్లు వారు తెలిపారు . యూరోపియన్ ఇంటీరియర్ డిజైన్స్ ఇక్కడే తయారు చేసేందుకు ఇన్వెస్టర్లు సైతం ముందుకు వచ్చారని...లోకల్ కమ్యూనిటీకి ఉపాధి కల్పించేలా ప్రణాళిక రచించినట్లు వారు తెలిపారు .త్వరలో తమ ఇద్దరి భాగస్వామ్యంతో ఇండియాలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్స్ పీరియన్స్ సెంటర్లు సైతం ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు వెల్లడించారు .

## నాగుల చెరువు వద్ద విగ్రహాల కలకలం

బద్వేలు: బద్వేలు బైపాస్ రోడ్డు లోని నాగుల చెరువు వద్ద శివుడు మరియు అమ్మవారు విగ్రహాలను ఏర్పాటు చేసిన గుర్తుతెలియని వ్యక్తులు ..... అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా దేవుని విగ్రహాలను ఏర్పాటు చేశారని రెవిన్యూ వారికి సమాచారం రావడంతో చెరువు వద్దకు చేరుకున్న బద్వేల్ రెవిన్యూ సిబ్బంది.... అక్రమంగా ఏర్పాటుచేసిన దేవుని విగ్రహాలను రెవెన్యూ సిబ్బంది రెవిన్యూ వాహనంలో విగ్రహాలను బద్వేల్ రెవిన్యూ ఆఫీసుకు తరలించిన సిబ్బంది.... దేవుని విగ్రహాలను బద్వేల్ రెవెన్యూ కార్యాలయం లోపల ఉంచి దేవుని విగ్రహాలకు ప్రత్యేక చేసిన బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు మరియు సిబ్బంది ..... దేవుని విగ్రహాలను ఎక్కడో పడేయకుండా రెవిన్యూ కార్యాలయంలో లోపల పూజలు చేయడంతో రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలుపుకుంటున్న బద్వేల్ ప్రజలు .....

## భూపాలపల్లి ఎస్సీ బాలికల గురుకులంలో వార్డెన్ అరాచకం

### విద్యార్థినిని కొట్టిన భవాని సస్పెండ్

భూపాలపల్లి జిల్లా ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో వార్డెన్ భవాని వ్యవహారం కలకలం రేపింది. డిగ్రీ చదువుతున్న విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో జిల్లా కలెక్టర్ స్పందించారు. ఘటనను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, వార్డెన్ భవానిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.విద్యార్థినిపై శారీరక దాడి చేయడమే కాకుండా, వార్డెన్‌పై పలు ఆరోపణలు ఉన్నట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా మహిళా అభివృద్ధి అధికారికి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విచారణలో బాధిత విద్యార్థినికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గురుకులాల్లో విద్యార్థినుల భద్రతకు ఎలాంటి లోటు ఉండకూడదని సూచించారు.ఈ ఘటనతో గురుకుల విద్యాసంస్థల్లో క్రమశిక్షణ, పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తాయి. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు వెల్లడించారు.

## సినీ డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షురాలుగా సుమలత

హైదరాబాద్: సినీ డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన సుమలతను తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ సన్మానించారు. . సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు జరిగిన సన్మాన సభలో ఆయన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్,సుమలత దంపతులను సన్మానించారు.పలువురు డాన్స్ మాస్టర్లు సన్మాన సభలో పాల్గొని వారిని అభినందించారు.ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ తెలుగు యువత అధ్యక్షులు ఇమ్మడి సతీష్ ఇండస్ట్రీలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి తన వంతు సహాయం చేస్తారని అన్నారు.అందుకే ఇమ్మడి సతీష్ ను ఒక సహోదరునిగా తను గౌరవిస్తానని ఇమ్మడి సతీష్ లాంటి వారు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ కుద్దుస్, మాధవి, ఎర్రోళ్ల రమేష్, నిరంజని, తాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే బస్సు సర్వీస్ నడపాలి

**ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.**



**దేవనకొండ డిసెంబర్ 30:** దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే రెండు పూటలా బస్సు సర్వీసును నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు కోరారు. మంగళవారం పత్తికొండ ఆర్టిసి ప్రాంగణంలో సిపిఐ బృందం ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండలము నుండి నిత్యం ఆదోనికి రాకపోకల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణం కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతము ఆదోని వయా ఆస్పరి, దేవనకొండ మీదుగా కర్నూలుకు ఒకసారి మాత్రమే సర్వీసు నడుపుతున్నారు. దీనివలన ప్రయాణికులు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బస్సు కోసం వేచి చూసే ధోరణి ఎక్కువగా ఉందన్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఆదోనికి ప్రయాణం చేసేవారు తిరిగి వచ్చే సమయంలో పత్తికొండ మీదుగా పత్తికొండ, ఆస్పరి మీదుగా దేవనకొండకు చేరుకుంటున్నారని తెలిపారు. దీనివలన మహిళలు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు వ్యయ ప్రయాస ఎదుర్కోవలసి వస్తోందన్నారు.

# శాంతి భద్రతలు అదుపులోనే..

### వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ



**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు.

**మహిళా పోలీసులు భేష్..**

తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**మొదటి స్థానంలో తెలంగాణ..**

ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

**సైబర్ నేరాలు తగ్గాయ్..**

దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.

**రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్..**

తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.

**సీఐడీ విచారణలో నయీమ్ కేసు..**

ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళ లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# నాంపల్లి ఎగ్జిబిషన్ తో స్టాల్స్ ఎంపికపై విచారణ జరపాలి

**హైదరాబాద్:** ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహించే నాంపల్లి ఎగ్జిబిషన్ నుమాయిష్ లో స్టాల్స్ ఎంపిక అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని పలువురు స్టాల్స్ నిర్వాహకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి నాయకులతో కలిసి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాల్స్ నిర్వాహకుడు అక్బర్ అలీ ,గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ తో కలిసి జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడారు. నుమాయిష్ లో మొత్తం 3 వేలకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తే , అధికారిక లెక్కల్లో మాత్రం 2 వేల స్టాల్స్ మాత్రమే చూపిస్తున్నారని తెలిపారు. మిగిలిన 15 వందల స్టాల్స్ ను ఏ పద్ధతిలో కేటాయిస్తున్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ లెక్కల ప్రకారం మినిమం స్టాల్ కు లక్ష రూపాయల రెంట్ ఉంటుందని , కానీ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు అదనంగా రెండు నుండు మూడు లక్షల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్టాల్స్ కేటాయింపు కూడా పారదర్శకంగా జరపడం లేదని... కేవలం కొన్ని స్టాల్స్ కు మాత్రమే బహిరంగ వేలం వేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన స్టాల్స్ కు వారిని నచ్చిన వాళ్లకు ఇష్టమైన ధరలకు కేటాయిస్తున్నారని విమర్శించారు. గత ఏడాది సొసైటీ కన్వీనర్ , ప్రస్తుత స్టాల్స్ అలట్మెంట్ అడ్వైజర్ ప్రభ శంకర్ కనుసన్నల్లోనే అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టాల్స్ కేటాయింపు పై ఒక కమిటీ వేసి , విచారణ జరిపించాలని... అప్పుడే సొసైటీ చేస్తున్న అక్రమాలు బయటపడతాయన్నారు. స్టాల్స్ కేటాయింపులో స్థానికులకు అన్యాయం జరుగుతుందని , గోషామహల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు స్టాల్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఐటి శాఖ మంత్రి , సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లామని , సొసైటీ సభ్యుల అవినీతి త్వరలోనే బయటపడుతుందని నర్సయ్య అన్నారు. గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ... ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉన్న గాంధీ దర్శన్ బిల్డింగ్ ను ఎగ్జిబిషన్ సొసైటీ అక్రమించుకుందని అన్నారు. గాంధీజీకు సంబంధించిన వస్తువులను బయట పడేసి , గాంధీ దర్శన్ బిల్డింగ్ ను కూడా స్టాల్స్ కు కేటాయించి... మహాత్మా గాంధీని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం





హైదరాబాద్,డిసెంబరు 30(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రమేశ్ బాధ్యతలు స్వీకరణ


**హైదరాబాద్,డిసెంబరు 30:** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా 2005 బ్యాచ్ కు చెందిన డాక్టర్ ఎం. రమేశ్, మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్ ఐజీ గా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడం, పారదర్శ కత, ప్రజా పోలిసింగ్, ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవలు అందించదానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 'జీరో ఇన్సిడెంట్ డే' గా జరుపుకోవాలన్నారు.

## దుర్గం చెరువులో ఆక్రమణలు

### మట్టితో పూడ్చి పార్కింగ్ దందా

### రంగంలోకి దిగి ఆక్రమణల తొలగించిన హైడ్రా

**హైదరాబాద్,డిసెంబరు:** నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు.



## రజనీకాంత్ తో ప్రేమకథా చిత్రం... దర్శకురాలి డ్రీమ్ ప్రాజెక్ట్

**రజనీకాంత్‌తో ప్రేమకథ తీయాలన్నది తన కల అని చెప్పిన సుధా కొంగర**

ప్రముఖ దర్శకురాలు సుధా కొంగర, సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ఓ సినిమా చేయాలన్న తన చిరకాల కోరికను బయటపెట్టారు. అయితే, ఆ సినిమా యాక్షన్ లేదా సందేశాత్మక చిత్రం కాదని, ఓ పూర్తిస్థాయి ప్రేమకథా చిత్రమని చెప్పి ఆసక్తి రేకెత్తించారు. 'గురు', 'ఆకాశం నీ హద్దురా' వంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుధా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం ఆమె దర్శకత్వం వహించిన 'పరాశక్తి' సినిమా ప్రమోషన్లలో సుధా కొంగర బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నాకు ప్రేమకథలంటే చాలా ఇష్టం. రజనీకాంత్ సర్‌తో ఒక పూర్తిస్థాయి లవ్‌స్టోరీ చేయాలన్నది నా కల. నా దగ్గర ఇప్పటికే ఆయన కోసం ఒక కథ కూడా సిద్ధంగా ఉంది. దాన్ని ఇంకాస్త డెవలప్ చేయాలి" అని ఆమె తెలిపారు.ఇదే సమయంలో ఆమె తన రిటైర్మెంట్ గురించి కూడా మాట్లాడారు. వరుస సినిమాలతో పనిభారం పెరిగిందని, అందుకే త్వరలోనే రిటైర్ అవ్వాలని అనుకుంటున్నట్లు ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సుధా కొంగర దర్శకత్వంలో వస్తున్న 'పరాశక్తి' పొలిటికల్ పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శివకార్తికేయన్ హీరోగా, శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. అథర్వ, రవి మోహన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 జనవరి 10న విడుదల కానుంది. సుధా కొంగర తాజా వ్యాఖ్యలతో రజనీకాంత్‌తో ఆమె డ్రీమ్ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



## సినిమా టికెట్ల ధర పెంపుపై మాధురి దీక్షిత్ ఆసక్తికర వ్యాఖ్యలు


ఒకప్పుడు సినిమా చూడాలంటే థియేటర్ ఒక్కటే మార్గం. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా కరోనా తర్వాత థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. దీనికి అసలు కారణాలేంటో బాలీవుడ్ అందాల నటి మాధురీ దీక్షిత్ విశ్లేషించారు. విపరీతంగా పెరిగిపోయిన సినిమా టికెట్ల ధరలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల అందుబాటు వంటి అంశాలు ప్రేక్షకులు థియేటర్లకు దూరం కావడానికి ప్రధాన కారణాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఆమె ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సినిమా బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారు. ఈ మధ్య కాలంలో కొన్ని సినిమాలు ఎంత పెద్ద విజయం సాధించాయో మనం చూశాం. కాబట్టి, జనం రావడం లేదనడం సరికాదు. కానీ అసలు సమస్య టికెట్ ధరలతోనే ఉంది. ప్రస్తుతం ఒక కుటుంబం అంతా కలిసి సినిమాకు వెళ్లాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో ఏ సినిమాకు వెళ్లాలి, ఏది వాయిదా వేయాలి అని వాళ్లు ప్రత్యేకంగా బడ్జెట్ వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని మాధురీ దీక్షిత్ వివరించారు. ఓటీటీల ప్రభావం గురించి మాట్లాడుతూ, "ఓటీటీల వల్ల సినిమాలు ఇప్పుడు మన చేతివేళ్లపైనే అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగాల నుంచి ఇంటికి వచ్చేసరికి రాత్రి 8:30 లేదా 9:00 అవుతోంది. ఆ తర్వాత మళ్లీ థియేటర్‌కు వెళ్లడం చాలా మందికి కష్టంగా మారింది. దీంతో వారాంతాల్లో లేదా సెలవు రోజుల్లో మాత్రమే సినిమాకు వెళ్లేందుకు అవకాశం దొరుకుతోంది. అదే ఓటీటీలో అయితే, మనకు నచ్చిన సమయంలో, నచ్చిన చోట సినిమా చూసే సౌలభ్యం ఉంది. పైగా ఇంట్లోనే పాప్‌కార్న్ వంటివి తయారు చేసుకుని, కుటుంబంతో కలిసి సినిమా చూడటం తక్కువ ఖర్చుతో కూడుకున్న పని" అని తెలిపారు.

## 'ఇదే నా చివరి సినిమా'.. సినిమాలకు గుడ్ బై చెప్పిన దళపతి విజయ్



దళపతి విజయ్ తన సినీ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. కెరీర్‌లో 69వ చిత్రంగా తెరకెక్కుతున్న 'జన నాయగన్' సినిమానే తన చివరి సినిమా అని విజయ్ ప్రకటించాడు. శనివారం మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన జననాయగన్ సినిమా ఈవెంట్‌లో విజయ్ మాట్లాడుతూ.. సినిమాలకు స్వస్తి చెప్పడం తనకు ఎంతో కష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమోషనల్ అయ్యారు. 'నా ఫ్యాన్స్, ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి నేను నటించిన సినిమాలు చూసేవారు. ఎన్నో ఏళ్లుగా నన్ను సపోర్ట్ చేశారు. నా కెరీర్‌లో ఇంత మద్దతుగా నిలిచిన వారి కోసం నేను 30 ఏళ్లు నిలబడతా. నా అభిమానులకు సేవ చేయడం కోసమే సినిమాలకు గుడ్ బై చెబుతున్నా అని విజయ్ చెప్పుకోచ్చాడు. హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న విజయ్ ఆశయాలకు, ఆయన పార్టీ సిద్ధాంతాలకు అద్దం పట్టేలా ఈ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. విజయ్ ఇప్పటికే 'తమిళగ వెట్రి కళగం' అనే రాజకీయ పార్టీని స్థాపించి, 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.

## మోహన్‌లాల్ 'వృషభ'కు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం..



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన పాన్ ఇండియా చిత్రం 'వృషభ' బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. భారీ అంచనాలతో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా, ప్రేక్షకుల నుంచి తీవ్రమైన తిరస్కరణకు గురైంది. రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం మూడు రోజుల్లో దేశవ్యాప్తంగా కేవలం రూ.1.11 కోట్లు మాత్రమే వసూలు చేసి, ట్రేడ్ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. సినిమా వసూళ్ల గ్రాఫ్ రోజురోజుకు దారుణంగా పడిపోతోంది. విడుదలైన తొలిరోజు (గురువారం) రూ.60 లక్షలు రాబట్టిన 'వృషభ', రెండో రోజు (శుక్రవారం) నాటికి 46 శాతం క్షీణించి రూ.32 లక్షలకు పడిపోయింది. ఇక మూడో రోజైన శనివారం నాటికి వసూళ్లు మరింత తగ్గి, కేవలం రూ.19 లక్షల నుంచి రూ.24 లక్షల మధ్యలోనే ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో మూడు రోజుల మొత్తం వసూళ్లు రూ.1.11 కోట్లకు చేరాయి. సినిమాపై విడుదలైన మొదటి రోజు నుంచే విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి తీవ్ర ప్రతికూల స్పందన వచ్చింది. పాతకాలం నాటి కథనం, బలహీనమైన దర్శకత్వం సినిమాకు ప్రధాన మైనస్‌గా మారాయని పలు రివ్యూలు వచ్చాయి. దీంతో నెగెటివ్ టాక్ వేగంగా వ్యాపించడంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి ఆసక్తి చూపలేదు. ఇటీవలి కాలంలో మోహన్‌లాల్ కెరీర్‌లో ఇదే అత్యంత తక్కువ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. నంద కిశోర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను కనెక్ట్ మీడియా, బాలాజీ మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించాయి. మలయాళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదలైన ఈ చిత్రం ఏ భాషలోనూ ప్రభావం చూపలేకపోయింది. ప్రస్తుత వసూళ్ల సరళిని బట్టి చూస్తే, 'వృషభ' చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లోనే కాకుండా, ఈ ఏడాది భారత సినీ పరిశ్రమలో అతిపెద్ద డిజాస్టర్‌లలో ఒకటిగా నిలిచిపోయే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## రాజు వెడ్స్ రాంబాయి హీరోకు క్రేజీ ఛాన్స్..

**అనుపమ పరమేశ్వరన్‌తో రొమాంటిక్ మూవీ!**



అఖిల్ రాజ్.. పేరు వినగానే వెంటనే గుర్తుకు రాకపోవచ్చు కానీ, రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో రాజు పాత్ర అంటే మాత్రం ప్రేక్షకులు వెంటనే గుర్తుపట్టేస్తారు. ఆ సినిమాలో ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో సహజమైన నటనతో ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ యువ హీరో, తన నటనా సత్తాను చాటాడు. అంతకుముందే పలు షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి అనుభవం సంపాదించిన అఖిల్ రాజ్‌కు రాజు వెడ్స్ రాంబాయితోనే బ్రేక్ వచ్చిందని చెప్పాలి. ఇక తాజాగా విడుదలైన ఈషా సినిమాతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు అఖిల్ రాజ్. ఈ వరుస విజయాలతో ఇప్పుడు అతడికి అవకాశాలు క్యూ కడుతున్నాయనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం అఖిల్ రాజ్ ఓ క్రేజీ ఆఫర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ ఒకటి తెరకెక్కించనున్న కొత్త సినిమాలో అతడు హీరోగా నటించనున్నాడట. ఇందులో మరో ప్రత్యేక ఆకర్షణ ఏంటంటే.. స్టార్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించనుందనే వార్త. కెరీర్ ఆరంభ దశలోనే అనుపమ లాంటి క్రేజీ హీరోయిన్‌తో నటించే అవకాశం రావడం అఖిల్ రాజ్‌కు పెద్ద అడ్వాంటేజ్‌గా మారనుందని సినీ వర్గాలు అంటున్నాయి. ఈ సినిమాను ప్యూర్ ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందించనున్నట్లు సమాచారం. దర్శకుడు ఎవరన్నది ఇంకా అధికారికంగా వెల్లడించకపోయినా, కథకు మాత్రం అఖిల్ రాజ్ ఇప్పటికే ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.



## వనవీరగా మారిన వానర

అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న మైథలాజికల్ రూరల్ డ్రామా 'వనవీర'. ఈ సినిమాకు ముందు అనుకున్న పేరు 'వానర'. కానీ కొన్ని కారణాల వల్ల ఈ సినిమా టైటిల్‌ను మార్చవలసి వచ్చిందని మేకర్స్ తెలిపారు. సిమ్రాన్ చౌదరి కథానాయిక. అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్‌రెడ్డి నిర్మాతలు. జనవరి 1న విడుదల కానున్నది. శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అవినాష్ తిరువీధుల మాట్లాడుతూ 'ఇప్పటికే 'వానర' అనే టైటిల్‌పై పబ్లిసిటీ చేశాం. అయిదురోజుల్లో సినిమా రిలీజ్ కానుంది. ఇలాంటి సమయంలో టైటిల్ మార్చాల్సివచ్చింది. 'వానర' అంటే హనుమంతుడే గుర్తొస్తారు. కానీ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో కులరాజకీయాలకు చెందిన అంశాలుంటాయి. అందుకే ఈ కథకు 'వానర' సరైన టైటిల్ కాదని సెన్సార్ వారు చెప్పడంతో మార్చక తప్పలేదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.